శ్రీ

శుభమస్తు

శ్రీ జగదీశ్ వారి

# విశ్వమోహిని

1940

దర్శకుడు:

వై. వి. రావు

సంగీతం:

వి. రామచంద్రరావు

పాటలు:

కవితాకళానిధి

బలిజేపల్లి లక్ష్మీకాంత కవి

నాట్యము:

శ్రీనివాసకులకర్ణి

ఆర్టు:

టి. వి. యస్. శర్మ

---

స్టూడియో:

న్యూటోన్—మదరాసు

ఈ టాకీ గీతాలను
…స్ మాస్టర్స్ వాయ్స్
రికార్డులలో వినుడు
"His Master's Voice"

కథ :—వై. వి. రావు

పాటలు :—కవితాకళానిధి బలిజేపల్లి లక్ష్మీకాంత కవి.

# ముఖ్య పాత్రధారులు.

| | |
|---|---|
| వై. వి. రావు | లలితాదేవి |
| నాగయ్య | బెజవాడ రాజరత్నం |
| రంగస్వామి | కాకినాడ రాజరత్నం |
| దొరస్వామి | గంగారత్నం |
| నటేశయ్య | సంపూర్ణ |
| సూర్యనారాయణ | |
| కాశీచెంచు. | |
| శ్రీధర్ | |
| జి. వి. కె. నాయుడు | |
| శ్రీనివాసకులకర్ణి | |

తదితర ప్రముఖ నటీ నటులును

దర్శకుడు

## వై. వి. రావు

సంగీతం

## వి. రామచంద్రరావు

ఆర్టు :

టి. వి. యస్. శర్మ

## స్టూడియో :—న్యూటోన్—మదరాసు

శ్రీ

# "విశ్వమోహిని"

## కథ

పద్మనాభంగారి "ఆంధ్రాబ్రోకర్సు" కంపెనిలో పురుషోత్తం మేనేజరుగా చేరి సమయంజూచి మోసంజేసి తనే యజమానుడై సైదాపేటలో బంగళా కట్టించుకొని అందులో సుఖజీవనం సాగిస్తున్నాడు. ఇతని కుమారుడు మోహనరావు, చెన్నపట్నంలోనేవుండి బి. యల్. పరీక్షకు చదువుతున్నాడు. సైదాపేటలోనే ఒకలక్షాధికారి, పూర్వసువాసిని, విశాలాక్షమ్మ అని కలదు. ఆమెకు ఇంగ్లీషు చదివిన హేమలత అనే కుమార్తె కలదు. ఈ పిల్లను మోహనునికిచ్చి వివాహముచేసి ఆవిడ ఆస్తిని తన స్వాధీనము చేసుకోదలచుకున్నాడు పురుషోత్తం. హేమకేమో మోహనునిమీద ప్రేమకలదు.

విశాలమ్మకు వరుసకు సోదరుడు పశుపతి. అతనొక ఫిలిం డైరెక్టరు. అతనికి మోహనుడు స్నేహితుడు. దేశమున మారుమ్రోగ పేరు సంపాదించిన సినిమాతార, విశ్వమోహినిపై మోహనరావుకు అత్యంత అనురాగము. ఒకనాడు పశుపతి ద్వారా విశ్వమోహిని పరిచయం మోహనునికి కలిగిందిలి.

ఈ విశ్వమోహినికి అసలు పేరు సుశీల. ఈమె పద్మనాభంగారి కూతురు. తల్లి పోయినది. కష్టములవల్లను, గుండె జబ్బు వల్లను సదా బాధపడే తండ్రిని ఆనందంలో వుంచేందుకుగాను విశ్వమోహిని తన సౌఖ్యాన్ని కూడ త్యాగం చేస్తానంటుంది. మహా వుత్తమురాలు. పద్మనాభంగారికి తన తండ్రికిగల సంబంధము మోహనుడెరుగడు. విశ్వమోహిని అసలే ఎరుగదు. ఇతను పురుషోత్తంకొడుకని పద్మనాభానికి తెలియదు. పశుపతి మాత్రం ఏవిధంచే నైనా డబ్బుకొరకు హేమను వివాహమాడ ప్రయత్నిస్తున్నాడు. విశాలమ్మ చేత ఫిలిం కంపెని పెట్టించాడు. ఒక్క ఫిలింతోనే వారి ఆస్తి కడతే రేట్లు కనపడుతున్నది ఫిలింతీస్తుండే విధంచూస్తే.

ఇంతలో పద్మనాభంగారు గుండె జబ్బుతో మంచమెక్కినారు. ఎవరిదైనా మంచిరక్తం ఆయన నాళాల్లోకి ఎక్కిస్తే కాని బ్రతకడని డాక్టరన్నాడు. సమయాని కక్కడికిచేరిన మోహనుడు తన రక్తాన్నిస్తాడు. పైగా రాత్రిం బవళ్లు ఆయన మంచంప్రక్కనే ఆయనకు నెమ్మదయ్యేవరకు వుపచారాలుచేస్తూ కాచివుంటాడు. ఈ రెండుమూడు రోజులలో విశ్వ మోహిని మోహనరావుల కన్యోన్య ప్రేమ కుదిరింది. ఈ సంగతి అప్పుడే కొంచెంలేచి తిరుగుతూవుండే పద్మనాభం గ్రహించి సమ్మతించి, భార్యను పోషించేందుకై నౌకరి సంపాదించుకొని వివాహము చేసుకోమని అనుమతి యిచ్చాడు.

మోహనుడు తన తండ్రి కంపెనిలోనే నౌకరిగాచేరి, సొంత పేరు నెలకు నూరు రూపాయల జీతం ఏర్పాటు చేయించుకొని, ఆ విధంగా

అడ్రసు పద్మనాభానికిచూపి, విశ్వమోహినిని పెండ్లాడాడు. విశ్వమోహిని ఫిలింకంపెని నౌకరి వదలి భర్తతో విల్లివాకంలో కాపురంచేరింది.

శరభయ్య హేమకు సంగీతం నేర్పే ఒక ఛాందసపు బ్రాహ్మడు. ఆయన పాఠాలకై చాలాదూరం రోజూ తిరిగేవాడు. ఒక రోజు విల్లివాకం పోయి వస్తుండగా అచట మోహనరావు విశ్వమోహిని అనే ఒక సినిమా నటిని వుంచుకొని వుంటున్నాడని విని, ఆ సంగతి విశాలమ్మకు హేమ సమక్షంలో తెలిపినాడు.

ఆ రోజే పురుషోత్తంగారి కలకత్తా ఆఫీసులో అచటి మానేజరు చాలాడబ్బు నపహరించి పరారైనాడు. అచట బాకీదార్లు వెంటనే డబ్బు చెల్లించమని తొందర చేయసాగారు. ఆ పరిస్థితులను సరిదిద్దిరమ్మని కలకత్తాకు అత్యవసరంగా మోహనుని పురుషోత్తంగారు దగ్గరుండి రైలెక్కించి పంపారు. తండ్రికూడ వుండినందున విల్లివాకంపోయి భార్యతో చెప్పి పోవుటకైనా మోహనునికి వీలులేక పోయింది. ఆ రాత్రంతా అతనికై వేచియుండి తుదకు తెల్లవారుజామున విశ్వమోహిని ఒక చెడుకల కని దిగులుపడ నారంభించింది. అందుకు తగినట్లు హేమవచ్చి, విశ్వమోహినిని ఒక వేశ్యగా భావించి నీచముగా మాట్లాడి మోహనుని వదలి పొయ్యేందుకు 5000/- రూపాయలు లంచమివ్వబోతే విశ్వమోహిని ఆమెకు బుద్ధిచెప్పి పంపుతుంది. ఇంతలో పద్మనాభంవచ్చి మోహనుడు పురుషోత్తం కొడుకని ఎరిగి అతను కలకత్తాకు చెప్పకుండాపోవడం, తనకెవ్వరులేరని చెప్పియుండడం, తుదకు తనకు పరమవైరి కొడుకైయుండడం, ఈ కార

శాలచేత అతనిని మరచిపొమ్మని కుమార్తెకు ఆజ్ఞ పెడుతాడు. కుమార్తె దుఃఖాన్ని సహింపజాలక తన గతమునెల్లా తలచుకొని, పురుషోత్తంపై ఆగ్రహముచేత అలిచి గుండెలు పగిలి కూలి ప్రాణముల విడుస్తాడు పద్మనాభము.

ఇట్టి క్లిష్ట పరిస్థితులలో సుశీల దిక్కులేనిదై యిల్లువదలును. అటు పిమ్మట ఆమె గతేమైనదిన్నీ, హేమ, పశుపతుల గతులేమైనదిన్నీ. మరల నాయికానాయకులు ఏలా ఒకటైనదిన్నీ తెరమీద చూడుడు.

శ్రీ

# "విశ్వమోహిని"

## 1 పాట—కృష్ణ.

నేనీ వాడనే-రాధికా-
రాధికా-రాధికా ॥ నే ॥
చెలి, నా హృదయంబే-నీవుగా॥
సఖి, నాయకనుచాయనీ వేగా
వే-యేటికినీ వే-నేను ॥ నే ॥
స్వరజీవమునీ వే-నామురలీ
రాగానుభవంబే-నీవుసఖి
నహి రాధవినా-కృష్ణుండుమహిఁ
నహి ప్రేమవినా-ఈలోకమే ॥ నే ॥

## 2 పాట.

మేళవింపగదె-చెలియా-వీణా
వేళాయె-చంద్రునితో-దయ సేయునాథుడీరేయి॥
రాడటే-శారికా-రమణిచకోరీ-నిజంబెగా రజనీ-
ఆనంద బాష్పమణి సరములనించి, భజింతునే ప్రియుని॥

కై సేయగదేనా-కురుల•విరిబోణీమణిపూసరుల
కస్తూరీ కుంకుమ రేఖా-పన్నీటనీటుగా
సవరింపగదే భజింతునేప్రియుని ॥ మేళ ॥

3 పాట—రాధా కృష్ణులు.

రాధ :-రాధా-రమణా-
కృష్ణ :-రమణీ-రాధా,
రాధ :-యమునకుతోడై-రావా ॥రాధారమణా ॥
కృష్ణ :-రమణీరాధా ॥ రా ॥
రాధ :-హాయిగదోయీ-పున్నమరేయీ,
పువ్వులడోలీ కేళికిరావో-
ఎందున్నావో గోపాలబాల ॥ రాధారమణా ॥
కృష్ణ :-రమణీ రాధా,
నీ చెంగటనే-కాచినవాని-
నీ కనుపాపల-నిలిచినవాని
కానగలేవే-నీ మనసేనీవే ॥ రాధా ॥
రాధ కృష్ణ :-అలవుయ్యలపై-మలయానిలుడు
వూచెడు హాయీ-అంచలదోయీ
కోయిల కోకో-కోయని తా పాడె ॥ రాధా ॥

4 పాట—విశ్వమోహిని.

హాయీ-హాయీ-వెన్నెల రేయీ,
ఆశాజగతి-పులకిత-మాయె
విరియగ పూచె...... రేరాణీ ॥ హాయీ ॥
ఎవ్వారిపాలో నీయీ-పూలూ-
ఈవని నేలకుపాలానో ॥ హాయి ॥

5 పాట.

పూపొదరింట-సేదదీర్చుకొని
పోదువురావోయీ-కృష్ణయ్యా
ప్రొద్దు పడమటికి-వ్రాలిపోయెనదె
చద్దిగుడుతుగానీ ॥ పూపొ ॥
ఆరగాచితిని-నీకై పాలు
ఆరగించిపోరా ॥ పూపొ ॥
చెమ్మటలార్చి-సిగసరితీర్చి
నెమ్మితురాయీ అమర్చి
కమ్మనివెన్నా మీగడలాని
కదుపులతోలుదుగాని ॥ ఈపూ ॥
చెట్లనీడలకు-చేరెహాయిమీర-ఆవులమంద
తీయని మురళి-వాయించితివా

తోడనె నీకై రావా
సందె వేళకే మందమరల్చి
పల్లెకుపోదము రారా ॥ ఈపూ ॥

6 పాట—విశ్వమోహిని.

జానకీరమణ భక్తపారిజాత పాహి సకలలోక శరణ ॥ జానకీ ॥

గానలోల ఘనసమాన నీల
కరుణాలవాల సుగుణశీల ॥ జానకీ ॥

రక్త నళినదళ నయనన్సపాల
రమణీయానన ముకురకపోల
భక్తిహీనజన మదగజజాల
పంచవదన త్యాగరాజపాల ॥ జానకీ ॥

7 పాట—సుశీల, మోహనులు.

ప్రేమ-మధురమా, హా ॥ ప్రే ॥
ప్రేమసాహితి-పావనగీతి
జగాన మనయీ-జీవనరీతి
మధుర మధురమోయీ ॥ ప్రే ॥
ప్రేమదంపతి-జీవనశోభ
చంద్ర చంద్రికా శారదశోభ

హాయి-హాయి-రమణీ ॥ ప్రే ॥
నీవెగదోయి, మనోహర
నాసౌభాగ్యవిధాయీ ॥ ప్రే ॥
నారీమణిసీ-మానస రేఖా
నవనీతంబే-సుధామయంబే
నామనసీ వే-నీ వే-నీ వే-
ప్రేమవిపంచి-తంత్రులనించి
భావజీవనా-శ్రుతినిలయించి
రాగసుధా-భోగములో- తేలుటయే
మధురమ్-మధురమ్-మధురమ్ ॥ ప్రే ॥

8 పాట—విశ్వమోహిని.

ఏల ఈ సరసాలు-చాలు
మేలమిది వెగటౌనో యేమొ ॥ ఏ ॥
ప్రేమారామ సుమనో వాటి
కుసుమకేళీ-లీలలదేలి
ప్రియసుఖ, జీవన, రేఖానాకా
ప్రేమసరసిలో-జతగా దోలి
అంచలతోడై-ఆడుద మోయి
హాయీ సైకత-వీధీ వేది ॥ మే ॥

9 పాట—హేమలత.

బలే ఫేస్-బలే ఫేస్-బలే ఫేస్
బ్యూటిఫుల్ యీనీ-పోజ్ ॥ బ ॥
చేరల గోల్చే-కన్నుల తీవి
రుచులూరించే-గులాబి మోవి ॥
వేసి వేయని చలాకి వయసు
బ్యూటిఫుల్-యీనీపోజ్ ॥ బలే ॥
రావాబీచి, షికారునాతో
రావాటెన్నిస్, ప్లేకోసమైనా-
ఏమది మాటాడవు ॥ బలే ॥

10 పాట—విశ్వమోహిని.

మనసే- వేదనలో-పడిపోయె ॥ మ ॥
రాదుగదా-రాదుగదా-రాదుగదా
చెడుకాలముమాకు-కబురైన-పనుపడే-అదేమో-
ఎటనున్నావో-నడురేయాయె-
ఆశావీథి-మాటుమణంగె
శుభమేతోచదాయె ॥ ఈ వేదనలో ॥
వీడియమే కడువసివాడె-

చందనవారి-సారము నింకె
దీపముకొడిగ్రైమై-తెగపోగచూరె
పడకటియిల్లే బావురుమనియె
నావిధివ్రాత-యేమో ॥ ఈ వేదనలో ॥

## 11 పాట—విశ్వమోహిని.

ఓ జగదంబ నన్ను
నీవు జవమునబ్రోవు
ఈ జగతి గతియె జనులకుమరి
తేజమున రాజ వినుతయా
రాజముఖి సరోజనయన సుగుణ
రాజ రాజిత కామాక్షి
కన్నతల్లి నాదు చెంతయింత
కన్నడసలు పగ దగునా ॥

నిన్ననే నమ్మియున్నదానకాదా
నన్నొకతె బ్రోచుటకరుదా॥

అన్ని భువనంబులు కాచేవో
ప్రసన్నమూర్తి అన్నపూర్ణవరదా
విన్నపంబు విన్నవించి సన్నిధి
విపన్న భయవిమోచన ధౌరేయ

నరసితగిరి నిలయుని ప్రియ ప్రణయిని
పరాశక్తి మనవినివినుమా
మరియాద లెరుగ నిదుష్ప్రభుల
కోరివినుతింపగ వరంబొసగి

12 బేక్ గ్రౌండు సాంగు.

ఓ బేలా, ఏమిటికే–దిగులు ॥ ఓ ॥
కష్టజీవులీ యిలలోలేరా,
కల్మిలేములకు, కలదామేర ॥ యేమి ॥
విధికెదురీది, వివేచనమూని । నీ
బాలా చెడిపోనేలా,
మానవజన్మము–మనుగడ కేగా
పోవే–జీవిత–సరణి
కాలమనంతము–నేలవిశాల
బాలా చెడిపోనేల ॥ బేలా ॥

13 పాట—విశ్వమోహిని.

వృధాయీగతి–నా బ్రతుకేలా ॥ వృ ॥
లేకే–నాయనువారే–నాకు,

మనసులో_మగ్గి_మగ్గి_యింకే
నెవ్వరికై_నిలుపుదు ఈమేను ॥ వృ ॥

14 పాట—డై రెక్టరు.

జీవిత మార్గమి కేది_జగాన,
జీవిత మార్గమి కేది_నాకు ॥ జీవి ॥

ఆసల దేలి_అంబరవీధి
వ్రేలితిగాలి_కేళిహా వేలీ
కడకది గాలి కేపోయె ॥ జీవి ॥

చేసినపనియూ_వీసరపోయె
వాసికి మొదలే మోసంబాయె
భావిని రాశితమాయె ॥ జీవిత ॥

రవి ప్రింటర్సు, 156, బ్రాడ్వే, మదరాసు